# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.06.11.2024.

**<u>లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (LHMS) పోస్టర్ మరియు ప్రచార రథంను ఆవిష్కరించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.</u>**

ప్రజలు సొంత కారణాలతో/పనులతో తమ తమ ఇళ్ళకు తాళం వేసి ఇతర ఊళ్లకు వెళుతుంటారు. ఇదే అదునుగా చేసుకుని దొంగలు తాళం వేసి వున్న ఇళ్ళను గమనించి ఆ ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతుంటారు. దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో పోలీస్ వారు నేరస్తులను దొంగతనం చేయు సమయంలోనే వారిని అక్కడిక్కడే పట్టుకునేందుకు **లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (LHMS) రూపొందించడం జరిగింది. ఈ "లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం"(LHMS)** ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాళం వేసిన ఇళ్లల్లో ఏ మాత్రం అలికిడి జరిగినా వెంటనే కంట్రోల్ రూంకు మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరి వెంటనే పోలీసులు అక్కడకు చేరుకొని నేరం జరుగకుండా నియంత్రించడం జరుగుతుంది.

ఈ LHMS సేవలు ఎన్.టి.ఆర్. జిల్లా ప్రజలు విస్తృతంగా సద్వినియోగం చేసుకునేలా చేసి, నేరాలకు అడ్డుకట్ట వేసేలా తీసుకునే చర్యలలో బాగంగా ప్రజలలో అవగాహన కల్పించడానికి ఈ రోజు ది.06.11.2024 న ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయములో పోలీస్ కమిషనర్ శ్రీ రాజశేఖర బాబు IPS గారి చేతుల మీదుగా క్రైమ్ డి.సి.పి. శ్రీ తిరుమలేశ్వర్ రెడ్డి గారు IPS, క్రైమ్ ఏ.డి.సి.పి. శ్రీ రాజారావు గారు మరియు ఇతర అధికారుల సమక్షంలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (LHMS) యొక్క పోస్టర్ ను ఆవిష్కరించి, ప్రచార రథంను ప్రారంభించడం జరిగింది.

LHMS సేవలు వినియోగించుకునేందుకు ప్రజలు తమ అండ్రాయిడ్ మొబైల్ లోని గూగుల్ ప్లే స్టోర్ నుండి "లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం" యాప్ ను డౌన్ లోడ్ చేసుకోని తమ వివరాలతో రిజిస్టర్ అవ్వాలి. ఎప్పుడైనా ఇళ్ళకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే సమయంలో LHMS యాప్ లో పోలీసు వాచ్ రిక్వెస్ట్ ను ఎంపిక చేసుకోవాలి. ఏ రోజు ఏ సమయంలో ఇంటి నుండి ఊరికి వెళ్లనున్నారు, తిరిగి ఎప్పుడు వస్తారో అనే వివరాలను అందులో పూరించి సందేశం (మెసేజ్) పంపాలి. లేదా PH:**9440906878** కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలి. అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలోని కంట్రోల్ రూంకు సందేశం చేరుతుంది. కంట్రోల్ రూంవారు సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వడం జరుగుతుంది. సంబంధిత పోలీస్ వారు వచ్చి

ఇంటర్నెట్ అనుసందానిత ప్రోటోకాల్ బేస్డ్ (ఐ.పి.) వై-ఫై కెమెరాలను సదరు ఇంట్లో ఉచితంగా అమర్చడం జరుగుతుంది.

LHMS ద్వారా ఏర్పాటు చేసిన పోలీసు నిఘా కెమెరాలు ఆ ఇంట్లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు ఉన్నా వెంటనే పోలీసు నిఘా కెమెరాలు కదలికలను గుర్తించి కంట్రోల్ రూం నందు అలారం మోగుతుంది. తద్వారా పోలీసులు ఆ ఇంటికి చేరుకుని దొంగలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునే వీలు అవుతుంది.

**మీ ఆండ్రాయిడ్ ఫోన్ల లో ఈ క్రింది తెలిపిన లింక్ ద్వారా LHMS ను డౌన్లోడ్ చేసుకోవచ్చు.**

**https://play.google.com/store/apps/details?id=com.msm.lhmsappolice**

ఈ సందర్బంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ రాజ శేఖర బాబు IPS గారు మాట్లాడుతూ .... మీ ఇంటి యొక్క భద్రత కొరకు వెంటనే LHMS యాప్ ను పైన తెలిపిన లింక్ ద్వారా లేదా గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని, పోలీసు నిఘా కెమెరాల కొరకు యాప్ ద్వారా రిక్వెస్ట్ పంపండి. పోలీసు వారు మీ ఇంటి వద్దకు వచ్చి LHMS కెమెరాలను ఉచితంగా అమర్చుతారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా మీ ఇంటిలోనికి ప్రవేశిస్తే కంట్రోల్ రూమ్ లోని అలారం మ్రోగుతుంది, వారు వెంటనే దగ్గరలోని పోలీసు వారికి సమాచారం అందించి మీ ఇంట్లో ప్రవేశించిన వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. కావున ప్రజలు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం (LHMS ) యాప్ సేవలను విరివిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు.

* * *